www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 11, మార్చి 2025 | పేజీలు: 04



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- విమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్(వేట)

## ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలో వేడుకలు

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/సైదులు)–మార్చ్ 10:

విమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్ (వేటా) వ్యవస్థాపకురాలు శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు తొర్రూరు పట్టణ కేంద్రంలో నేడు రెడ్డి గార్డెన్ లో ఉదయం 11 గంటలకు అంగరంగ వైభవంగా చేపట్టనున్నారు. ఈ వేడుకలకు పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మహిళా సాధికారతపై తమ విలువైన అభిప్రాయాలను తెలియజేయనున్నారు. నియోజకవర్గంలోని మహిళా సోదరీమణులందరూ పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్పూర్తిగా ఆహ్వానిస్తున్నట్లు తోరూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఈ వేడుక ద్వారా మహిళల సాధికారత, స్ఫూర్తిదాయక విజయ కథలు, మహిళా హక్కులు అభివృద్ధి మార్గదర్శకాలు వంటి అంశాలపై చర్చించనున్నారు. మహిళలు తమ ప్రతిభను చాటుకోవడానికి ఇది ఒక గొప్ప వేదికని తెలిపారు. ప్రముఖ మహిళల ప్రేరణాత్మక ప్రసంగాలు, మహిళా శక్తిని ప్రోత్సహించే కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మహిళలందరూ ఈ కార్యక్రమానికి హాజరై, విజయవంతం చేయాలని తిరుపతి రెడ్డి కోరారు.






# డెక్కన్ చాయ్ టీ షాప్ ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

2వ పేజీలో..

# శ్రీ ఉమామహేశ్వర స్వామి హుండీ ఆదాయం

# రూ.11,36,599

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)–మార్చి 10:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని వెలసిన శ్రీశైల ఉత్తర ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో సోమవారం రోజున హుండీ లెక్కింపు చేయడం జరిగినది. నాగర్ కర్నూలు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ రామేశ్వరమ్మ దేవస్థాన చైర్మన్ బీరం మాధవరెడ్డి, దేవస్థాన కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాలుగు నాలుగు నెలల 20రోజుల మిగతా 2లో..



# శ్రీ ఉమామహేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.11,36,599

(మొదటిపేజీ తరువాయి..)


ఉండి ఆదాయం లెక్కించగా 11,36,599 రూపాయలు ఆదాయము రావడం జరిగినది. ఇట్టి రూపాయలను ఎస్బిఐ బ్యాంక్ అచ్చంపేట బ్రాంచ్ నందు జమ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎస్పై ఇంద్ర పర్యవేక్షణలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పవన్ వెంకటయ్య దశరథం మాత్రం వినోద్ తిరుపతయ్య ఆలయ సిబ్బంది రామకృష్ణ సతీష్ జంగయ్య ఆలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.



## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**యాదగిరిగుట్ట, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 10:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా యాగశాలలో నిర్వహిస్తున్న మహాపూర్ణాహుతికి హాజరయ్యారు. అదేవిధంగా చక్రతీర్థ స్నానంలో పాల్గొన్నారు. అంతకుముందు కొండపైన వీవీఐపీ అతిథి గృహ వద్దకు చేరుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి బ్యాటరీ వాహనంపై స్వామివారి మాడ వీధుల గుండా స్వయంభు పంచనరసింహస్వామి వారి దర్శించుకునేందుకు ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ ఉత్తర దిశలో ఏర్పాటు చేసిన యాగశాలలకు వెళ్లి పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం గర్భగుడిలో స్వయంభు నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



## పార్టీకి ద్రోహం చేస్తున్నారని మావోయిస్టుల లేఖ

- అటవీ సంపదను దోచుకునేందుకే ఆపరేషన్ కగార్
- ఆపరేషన్ కగార్‌ను ఆపాలని డిమాండ్

**ఛత్తీస్‌గడ్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 10:**

అటవీ సంపదను కేంద్ర ప్రభుత్వం దోచుకునేందుకు ఆపరేషన్ కగార్‌ను తీసుకొచ్చిందని మావోయిస్టులు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సౌత్ బస్తర్ డీ.వీ.సీ.ఏం సభ్యు డు మొడీయం దినేష్ అతని భార్య కళ పార్టీ డబ్బుతో పారిపోయి పోలీసులకు లొంగిపోయారు. ఇరవై ఏళ్ల ఉద్యమ జీవితంలో ఉన్న దినేష్ పార్టీకి ద్రోహం చేశారని మావోయిస్టులు లేఖలో ప్రస్తావించారు. తీవ్రమైన అణచివేతకు గురైన వారు శత్రువుకు లొంగిపోతారని మావోయిస్టులు తెలిపారు. త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని 'ఆపరేషన్ కగార్' యుద్ధాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. సౌత్ సబ్ జోనల్ బ్యూరో పేరుతో మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. కాగా.. దండకారణ్యం, ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని గత కొంత కాలంగా మావోయిస్టులు కోరుతున్న విషయం తెలిసిందే. దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను, ఆదివాసీలను కేంద్ర ప్రభుత్వం హత మారుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని మావోయిస్టులు డిమాండ్ చేశారు. అడవుల్లో జీవిస్తున్న ఆదివాసీలను వెళ్లగొట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, అడవుల్లో ఆదివాసీలకు మావోయిస్టులు అండ అని అన్నారు. ఆదివాసీలను లేకుండా చేసి అడవుల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపదను బహుళజాతి సంస్థలకు అమ్ముకోవడానికి కేంద్ర ప్రభుత్వం చూస్తోందని, దీనిని ప్రజలు, మేధావులు తిప్పికొట్టాలని మావోయిస్టులు పిలుపునిచ్చారు.

## వెంకట్రావుపేటలో మిర్చిని తగులబెట్టిన దండగులు

- సుమారు రూ.11 లక్షల నష్టం

**కొత్తగూడెం, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 10:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం వెంకట్రావుపేటలో కళ్లంలో ఆరబెట్టిన మిర్చిని తగలబెట్టారు గుర్తుతెలియని దుండగులు. ఈ ఘటనలో సుమారు 70 క్వింటాల మిర్చి దగ్ధమైనట్లు రైతు పురుషోత్తం చెప్తున్నారు. ఇది ఎవరు చేశారో.. ఎందుకు చేశారో తెలియదని, ఆరుగాలం కష్టపడి పండించిన పంట అగ్నికి ఆహుతి అయిందని రైతు పురుషోత్తం కన్నీటి పర్యంతం అవుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం.. సుమారు 11 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు. భారీగా మిర్చి దగ్ధం అవడంతో ఆ ఘాటుకి ఊర్లో జనం కొన్ని గంటల పాటు అతలాకుతులమయ్యారు. దేశానికి అన్నం పెట్టే రైతును ఇలా చేయడం ఏంటి..ఎవరు చేశారో ఆ దుండగులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యార్థిని అనుమానాస్పద మృతి

**ఆదిలాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 10:**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. బజార్ హత్నూర్ మండలంలోని మోర్కండి గ్రామానికి చెందిన రాజేశ్వర్ కూతురు లాలిత్య చక్రం 9వ తరగతి చదువుతున్నది. ఆదివారం రాత్రి తోటి విద్యార్థులతో కలిసి భోజనం చేసి నిద్రపోయింది. ఉదయం విద్యార్థులంతా నిద్రలేచినప్పటికీ ఆమె.. మేల్కొనకపోవడంతో ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. దీంతో విగతజీవిగా మారిన లాలిత్యను చూసిన ఉపాధ్యాయులు పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ భీమేష్ వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బోథ్ దవాఖానకు తరలించారు. కాగా, లాలిత్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. అయితే అనారోగ్యంపై పాఠశాల సిబ్బంది తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.



## డెక్కన్ చాయ్ టీ షాప్ ప్రారంభించిన తిరుపతిరెడ్డి

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చ్ 10:**

సోమవారం పట్టణ కేంద్రంలోని పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కంటే పాలెం రోడ్డు అమేజింగ్ స్కానింగ్ సెంటర్ పక్కన చర్లపాలెం గ్రామానికి చెందిన కర్ర అశోక్ రెడ్డి డెక్కన్ చాయ్ టీ షాప్‌ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సోమరాజు శేఖర్ హనుమాన్ల నరేందర్ రెడ్డి హనుమాన్ దేవేందర్ రెడ్డి నాగిరెడ్డి ఎద్దు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పరగూడెంలో సిసి రోడ్లు నిర్మాణ పనులు ప్రారంభం

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/సైదులు-మార్చి 10:**

పెద్దవంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో సోమవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల వెంకన్న దుంపల శ్యామ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముద్దసాని సురేష్ రంగు మురళి గౌడ్, వేముల వెంకన్న, మాట్లాడారు. గ్రామంలో ఇప్పటి వరకు చాలా వరకు స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గ్రామంలో సిసి రోడ్లు నిర్మించాలన్నారు. మిగిలిన రోడ్లను త్వరలోనే వారి సహకారంతో పూర్తిచేస్తామన్నారు. ఈరోజు 4 లక్షలతో నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, స్థానిక నాయకులు వేముల భిక్షం శేషిరెడ్డి దుంపల రామనుజం, మూసుకు శోభన్, శ్రీరామ్ సాంబి, బలరాములు, వెంకట రాములు, భాస్కర్, ముసుకు కవిత, అశ్విని, వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి ఎస్పీగా రాజేష్‌చంద్ర బాధ్యతల స్వీకరణ

**కామారెడ్డి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 10:**

కామారెడ్డి జిల్లా ఎస్పీగా యం రాజేష్ చంద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2015 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన రాజేశ్ చంద్ర ప్రస్తుతం ఎస్పీగా వ్యవహరిస్తున్న సింధు శర్మ నుంచి జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారిస్తామని నూతన ఎస్పీ వెల్లడించారు. ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 25 వ.సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

### ప్రభుత్వ జూనియర్ కళాశాల సదాశివపేట పట్టణం




ఫోకస్ న్యూస్ ప్రతినిధి ప్రతినిధి (సంగారెడ్డి జిల్లా.) మార్చి 10

సదాశివపేట పట్టణంలో. 1997 / 1999 సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాల సదాశివపేట పట్టణంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల మరియు అధ్యాపకుల సమ్మేళనం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో విద్యార్థులంతా సమావేశమయ్యారు 25. సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఆ రోజుల్లో కలిసి చదువుకున్న సంతోషాలను తిరిగి తమ అంగీకారాలను పునరావలంభించుకున్నారు. గతం పై స్మృతులను మరియు ఒకరికొకరు పరిచయాలను ఏర్పరచుకున్నారు తాము ఎక్కడ ఉద్యోగం చేస్తున్నారు పరిచయాలు పెంచుకున్నారు పాఠశాలల రోజులు సంబరాలను ఆడిన ఆటలను ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను మరియు ఇతర అనుభవాలను మళ్లీ గుర్తు చేసుకున్నారు తమ పాఠశాల జీవితం సరదాగా ఉండేదని ఆహారం విందు లాంటి గుర్తింపులు గుర్తుతెచ్చుకున్నారు పాత జ్ఞాపకాలను తలచుకొంటూ గుర్తు చేసుకోవడానికి ఇది ఒక చక్కని అవకాశం అని సంతోషంగా గడిపారు స్నేహితులు కలవడం మాకు బోధించిన ఉపాధ్యాయులను కలవడం ఇది ఒక అద్భుతమైన అవకాశం అని అన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యాపకులు సూర్య ప్రకాష్ అనంతయ్య కీర్తి కుమార్ రామకృష్ణ జయంతి కుమార్ జి ఆర్ పన్ రాజ్ అంజన్ గౌడ్ మలహరి బాబు ప్రస్తుత ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుమలత మరియు పూర్వ విద్యార్థిని విద్యార్థులు చంద్రశేఖర్ ప్రభు కుమార్ రవికుమార్ రవీందర్ మొగులయ్య మంజుల భవాని తదితరులు ఉత్సాహంగా పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు



# ఎమ్మార్వో అధ్యక్షతన ప్రజావాణి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మిరియాల నాగేశ్వరరావు

వెర్రిపాలెం మండలం ఈరోజు అనగా 10 మార్చ్ 2025న మండల అభివృద్ధి అధికారి ఆఫీసులో ఎమ్మార్వో గారి అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమము జరిగినది ప్రజావాణి కార్యక్రమం వచ్చిన వారి దగ్గర నుండి అర్జీలు తీసుకొని అక్కడికక్కడే పరిష్కరించు కొన్ని తరవాత పరిష్కరిస్తామని దరఖాస్తులు స్వీకరించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల రెవెన్యూ అధికారి ఉషా శారద గారు మండల అభివృద్ధి అధికారి సురేందర్ గారు ఎంపీ ఓ గారు ఏ ఈ ఓ బాలకృష్ణ గారు తదితర అధికారులు పాల్గొన్నారు



# బహుజన ముద్దుబిడ్డ కరాటే శ్రీరామ్ ని ఘనంగా సన్మానించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ స్టేట్ సేవాదళ్ సెక్రెటరీ.. వెంకటేష్

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

దళిత సంఘాల జేఏసీ కన్వీనర్, బహుజనుల ముద్దుబిడ్డ, కరాటే శ్రీరామ్ ని నాచారం దళిత సంఘాల జేఏసీ ఆఫీసులోని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ స్టేట్ సేవాదళ్ సెక్రెటరీ సుంకసారి వెంకటేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు.దళితుల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కరాటే శ్రీరామ్ ను బహుజనుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ సలహాదారులు నల్ల రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రీబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 10

పాలకుర్తి మండల కేంద్రంలో సామాజిక న్యాయం, మహిళా హక్కుల సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహానేత సావిత్రీబాయి పూలే వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి.మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే మహిళా విద్య కోసం చేసిన పోరాటం భారత దేశానికి గర్వకారణం ఆమె చూపిన మార్గంలో నడిచి, బాలికా విద్యకు ప్రాధాన్యత


ఇచ్చి సమాజాన్ని అభివృద్ధి చేయాలి మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పాటుపడుతుంది సమాజంలో లింగ సమానత్వం, విద్యా హక్కులు, న్యాయం అందరికీ అందాలని ఆకాంక్షించాం ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

## బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు.. శిల్పారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:



శ్రీరామ్ నగర్ కాలనీ లో బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డిని, మరియు శిల్పారెడ్డిని, శాలువతో ఘనంగా సన్మానించారు.అనంతరం మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు వై సత్యనారాయణ, కాటిపల్లి రవీందర్ రెడ్డి, అనిత పద్మా రెడ్డి, శ్రీధర్ రెడ్డి,బిజెపి అధ్యక్షులు నవీన్ కుమార్, మాజీ అధ్యక్షులు ప్రకాష్, బేక్కరి రవీందర్ రెడ్డి, అభిషేక్ గౌడ్, ఉదయ్ కిరణ్, ప్రతాప్, వెంకటేష్ గౌడ్, సాయి గౌడ్, వరలక్ష్మి, పార్వతి, వెంకటేష్, ప్రవీణ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.